సభ్యులకు మాత్రమే

ECHOES
INDIA

శ్రీ రామచంద్ర మిషన్ ®

నవంబర్ 2014 సంపుటి 7, సంచిక 6





# మణపక్కం సమాచారం

## ఆగష్టు 2014

### ఆగష్టు 3, ఆదివారం

మాస్టర్‌గారు సత్సంగ్ జరిపి ఒక వివాహాన్ని నిర్వహించారు. జబ్బు పడినప్పుడు వారి చుట్టూ ఉన్న ట్యూబులు, వైద్య పరికరాలను లేకుండా వారిని చూడటం చాలా బాగుంది – వారు కోలుకొంటున్నారనటానికి ఇది సంకేతం. వారు తన ఆఫీసుకి తిరిగి వెళ్ళినప్పుడు, చాలా మంది వారితో కలిసి ఫోటోలు తీసుకున్నారు. అది చాలా ఆహ్లాదకరంగా, పండుగలా ఉంది. దీని తర్వాత మాస్టర్ బాగా అలసిపోవడం వల్ల మిగతా రోజంతా ఎక్కువగా విశ్రాంతి తీసుకున్నారు.

రాత్రి 9 గం॥ కు ప్రారంభించి, 2 గంటల పాటు వారు వశీకరణానికి చెందిన ‘ Somewhere in Time’ (సమ్‌వేర్ ఇన్ టైం) అనే ఒక అద్భుతమైన సినిమాని వారు చూశారు.

రోజూ ఉ॥ 6 గం॥కి నిద్ర లేవడం, ఫిజియోథెరపీ చికిత్స తరువాత వారి చెయిర్లో ఆఫీసుకి వెళ్ళడం, ఆ రోజుటి వార్తల్ని వింటూ అల్పాహారం తీసుకోవడం; తరువాత కొద్ది సేపు బయటకు వచ్చి ఎండలో కూర్చోవడం – వారమంతా వారి దిన చర్య ఇలా సాగింది.

4 వ తేదీ ఉ॥ 8:45 గం॥కి బయటకు వచ్చి అక్కడున్న అభ్యాసీలకు కొద్దిసేపు సిట్టింగ్ ఇచ్చారు. తర్వాత వారు లోనికి వెళ్ళి, T.V లో బెంగళూరు సెంటర్‌కి చెందిన ఒక అభ్యాసీ డాక్టర్ ఇంటర్వ్యూ చూశారు. వారు ఎంతో ఆసక్తిగా అరగంటకి పైగా ఆ కార్యక్రమాన్ని చూస్తూ ఉండిపోయారు. తర్వాత మైఖెల్ సాండెల్ ప్రసంగించిన ‘ Justice’ (న్యాయం) అనే వీడియోని చూశారు, తనకు చాలా ఇష్టమైన కార్యక్రమాలలో ఇదీ ఒకటని వారన్నారు.

### ఆగష్టు 5–7, 2014

మాస్టర్ అల్పాహారం తీసుకున్న తర్వాత, ఒక సోదరి తన దగ్గరికి వచ్చి "మాస్టర్ నేను మీకు దూరంగా ఉన్నా, మీరు నాతో లేరన్న భావన నాకెప్పుడూ కలుగలేదు" అన్నారు. అందుకు మాస్టర్ "అవును, అది నిరంతర స్మరణ యొక్క గొప్పదనం. మనం ఎక్కడున్నా, మాస్టర్ ఎల్లప్పుడూ మనతోనే ఉంటారు" అని చెప్పారు.

అల్పాహారం తర్వాత, మాస్టర్ బయటకు వచ్చి చాలా సేపు ఎండలో కూర్చున్నారు. గాజా యుద్ధ సమాచారాల్ని సో॥ జాకీని అడిగి తెలుసుకున్నారు. పాలస్తీనా, ఇజ్రాయిల్ మధ్యనున్న ఈ వివాదపు చరిత్ర తెలుసుకోవడానికి వారు ఆసక్తి చూపారు. సో॥ జాకీ చెప్పిన వివిధ అంశాల్ని వారు శ్రద్ధగా ఆలకించి, "ఇలాంటి యుద్ధాలకు ప్రధాన కారణం మతమే" అన్నారు. 11:30 గం॥కి వారు లోనికి వెళ్ళారు.

6వ తేదీ ఉదయాన ఒక అభ్యాసీ మాస్టర్‌ని కలవడానికి వచ్చారు. "నువ్వు సత్సంగ్ హాజరు కావడం లేదని నేను విన్నాను, ఎందుకు?" అని మాస్టర్ తనని అడిగారు. అభ్యాసీ ఏమీ మాట్లాడలేదు, "కేవలం సేవ చేయడం సరిపోదు. మన బాధ్యతగా మనం సేవ చేస్తాం, అది మనల్ని ముందుకు తీసుకెళ్ళదు, క్రమబద్ధంగా సాధన చెయ్యాలి" అని మాస్టర్ చెప్పారు. 7 వ తేదీ ఉదయాన, ఒక అభ్యాసీ కొత్తగా కొన్న కారుని చూడటానికి మాస్టర్ బయటకు వచ్చారు. ఆ కారులో ఉన్న వివిధ ఫీచర్స్‌ని వారు అడిగి తెలుసుకున్నారు, పెద్దగా ఉన్న కారు డిక్కీ మాస్టర్‌కి బాగా నచ్చింది. తర్వాత వారు బయట కూర్చొని ఉ॥ 9 గం॥ సత్సంగ్ సమయంలో అందరికీ సిట్టింగ్ ఇచ్చారు.

**విస్పర్స్‌పై చర్చ:** 9వ తేదీ మాస్టర్ కొన్ని విస్పర్స్ సందేశాల్ని చూస్తున్నారు, అప్పుడు ఒక అభ్యాసీ కొన్ని సారాంశాల్ని చదివి వినిపించారు. మాస్టర్ శ్రద్ధగా విని, "నేను చాన్నాళ్ళ క్రితమే 'పరంపర'



అనే పదాన్ని వాడాను, బాబూజీ విస్పర్స్‌లో ఈ పదాన్ని ఇప్పుడు వాడుతున్నారు" అన్నారు – వెంటనే అందరూ నవ్వారు.

18 ఏళ్ళ లోపు వయసున్న నలుగురు అబ్బాయిలు, అమ్మాయిలు ప్రారంభ సిట్టింగ్‌కై వచ్చారు, మాస్టర్‌కి వారందరికీ సిట్టింగ్ ఇవ్వాలని ఉన్నప్పటికీ అలసిపోవడం వల్ల సో॥ కమలేష్ వారికి సిట్టింగ్ ఇవ్వడానికి సమ్మతించారు.

ఆగష్టు 10 వ తేదీ **రక్షా బంధన్** (అన్నా చెల్లెల్ల ప్రేమ బంధానికి ప్రతీకగా చేసుకునే పండుగ). మాస్టర్ ఉ॥ 6:30 కి నిద్ర లేచారు, మొరాదాబాద్ నుండి వచ్చిన ఒక సోదరి వారి చేతికి రాఖీ (పవిత్ర దారం) కట్టారు. మాస్టర్ తన కుటుంబ సభ్యులు రావడంతో వారు చాలా ఉత్సాహంగా కనిపించారు. మాస్టర్ అల్పాహారం తీసుకున్నారు, అదే సమయంలో సో॥ కమలేష్ ధ్యాన మందిరంలో ఆదివారం సత్సంగ్ నిర్వహించారు. మాస్టర్ కళ్ళు మూసుకొని వార్తలు విన్నారు, సత్సంగ్ అయిపోగానే వారు నేను లోపలికి వెళ్ళాలన్నారు.

తరువాత వారు బయటకు వచ్చి ఎండలో కూర్చున్నారు, వారి చుట్టూ ఉన్నవారు నిశ్శబ్ధంగా ఉండిపోయారు. మరో ఇద్దరు సోదరీమణులు కూడా ముందుకు వచ్చి మాస్టర్‌కి రాఖీ కట్టారు.

## ఆగష్టు 14, 2014 గురువారం

అల్పాహారం, వార్తలు వినడం తర్వాత మాస్టర్ చాలా మంది అభ్యాసీలను కలిసి వారందరి ప్రశ్నలకీ సమాధానాలు ఇచ్చారు. చైనా నుండి వచ్చిన ఒక సోదరి చైనీస్‌లో మాట్లాడుతూ, "ఈ రోజు మిమ్మల్ని చూడటం చాలా ఆనందంగా ఉంది" అన్నారు. అందుకు సమాధానంగా మాస్టర్, "అన్ని భాషలలో – ఈ ఉదయం మిమ్మల్ని చూడటం నాకు సంతోషంగా ఉంది" అన్నారు. అది విని అందరూ సరదాగా నవ్వుకున్నారు. మాస్టర్ బాగా అలసిపోయి ఉన్నప్పటికీ ఇలాంటి చిన్న మాటలతో వాతావరణాన్ని ఆహ్లాదంగా మార్చేశారు. ఒక సోదరి తాను ఈ రోజు వెళుతున్నానని తను జీవితమంతా అనుసరించడానికి సందేశమివ్వమని అడగ్గా – "వారు ప్రేమించే వారందరినీ ప్రేమించండి" అని చెప్పారు.

ఈ రోజు లాలాజీ గారి మహా సమాధి చెందిన రోజు, మాస్టర్ బాగా అలసిపోయి ఉన్నప్పటికీ కాటేజీలో ఉన్నవాళ్ళకి కొద్ది సేపు సిట్టింగ్ ఇచ్చారు, సో॥ కమలేష్ ధ్యాన మందిరంలో సత్సంగ్ నిర్వహించారు. అప్పుడు చదివిన విస్పర్స్ సందేశం ఆ రోజు యొక్క ప్రాముఖ్యతని, అందరూ వారి స్మరణలో ఎలా ఉండాలి అన్న అంశాలని సూచించింది.

## ఆగష్టు 15, 2014 శుక్రవారం

ఈ రోజు భారత స్వాతంత్ర దినోత్సవం కావడంతో ఉ॥ 6:30 గం॥కి ZIC వినీత్ రావత్ ధ్యాన మందిరం వద్ద జెండా ఎగుర వేశారు. సో॥ కమలేష్ 9 గం॥కి సత్సంగ్ జరిపి, ఒక వివాహాన్ని నిర్వహించారు. గత కొద్ది రోజులుగా మాస్టర్ బలహీనంగా ఉండటంతో వారు మళ్ళీ జబ్బు పడుతున్నట్లనిపించింది, వైద్యులు ముందుగానే సమస్యని గుర్తించి తదనుగుణంగా చికిత్స చేయడంతో అది మాస్టర్‌పై ఎక్కువగా ప్రభావం చూపలేదు.

## ఆగష్టు 31, 2014 ఆదివారం

మాస్టర్ ఉ॥ 7:30 గం॥కి లేచి ఈ–మెయిల్స్ ని చూశారు. తర్వాత వారు అల్పాహారం తీసుకొని, చాలాసేపు వార్తలు విన్నారు. దీని తర్వాత వారు బాగా అలసిపోవడంతో తన బెడ్‌రూంకి వెళ్ళారు. వారు విశ్రాంతి తీసుకొంటారని అందరూ అనుకొన్నారు, కానీ అందరినీ ఆశ్చర్యపరుస్తూ వారు బయటకు వచ్చి నీడలో కూర్చున్నారు. వారు ఎన్నో అంశాలపై చాలా సేపు చర్చించారు. ఒక అభ్యాసీ మాట్లాడుతూ, "మాస్టర్, ప్రేమను ఒక శక్తిగా నేను ఎప్పుడూ అనుకోలేదు, సహజమార్గంలో చేరాకే ప్రేమ యొక్క మహత్యం తనకు తెలిసింది" అన్నారు. ఆశ్రమాలను ఉద్దేశించి మాస్టర్ మాట్లాడుతూ, "30 మంది అంతకంటే ఎక్కువ అభ్యాసీలు ఉన్నచోట ఆశ్రమం ఉండాలి, అప్పుడు అభ్యాసీలు వేరొకరి ఇంటికి వెళ్ళి సిట్టింగ్ తీసుకోవడానికి అసౌకర్యంగా ఉండదు, సిట్టింగ్స్ ఆశ్రమంలోనే ఇవ్వడం జరుగుతుంది" అని అన్నారు.







## సెప్టెంబర్ 2014

**సెప్టెంబర్ 12 , శుక్రవారం: ద్వారకలో బస:**
ఆశ్రమం వెనక ఉన్న ద్వారకా అపార్ట్మెంట్స్‌లో మాస్టర్ తన ఫ్లాట్ గృహప్రవేశానికి వెళ్ళారు. ఆ రోజు ఉదయం చినుకులు పడుతున్నప్పటికీ మాస్టర్ తయారయ్యి తన గోల్ఫ్ కార్ట్‌లో అక్కడికి వెళ్ళారు. అక్కడున్న అందరికీ వారు సత్సంగ్ నిర్వహించారు. సిట్టింగ్ తర్వాత వారు అలసిపోయినప్పటికీ, వారు తను ఆహ్వానించిన అతిథులందికీ కానుకలు ఇచ్చారు. వారి ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా వైద్యులు వారిని విశ్రాంతి తీసుకోవాలని సూచించినా, వారు తమ ఇచ్ఛాశక్తితో తన పనినంతా పూర్తి చేసి ఆ తర్వాతనే విశ్రాంతి తీసుకోవడానికి వెళ్ళారు.

సాయంత్రం, మాస్టర్ కొద్దిసేపు దాదాపు 30 మంది అభ్యాసీలతో గడిపి తర్వాత లోనికి వెళ్లారు. వారు సాయంత్రమే నిద్రకు ఉపక్రమించారు.

**సెప్టెంబర్ 13, శనివారం:** మాస్టర్ కాటేజికి తిరిగి వచ్చాక బాగా అలసిపోయి ఉండటంతో వారు పూర్తి రోజు విశ్రాంతి తీసుకున్నారు.

**సెప్టెంబర్ 15–19:** మాస్టర్ ఈ వారమంతా ఎక్కువగా విశ్రాంతి తీసుకున్నారు. అప్పుడప్పుడు తన ఆఫీసుకి వెళ్లడానికి, అల్పాహారం, మధ్యాహ్న భోజనం చేయుడానికి బయటకు వచ్చి మళ్ళీ తన బెడ్‌రూమ్‌కి వెళ్ళిపోయేవారు. మాస్టర్ ఎవరితోనూ కలవడానికి సిద్ధంగా లేకపోవడంవల్ల కాటేజీని సంసర్శించే అభ్యాసీలకు అనుమతినివ్వలేదు. అయినప్పటికీ తన ఆఫీసుకి వెళ్ళేటప్పుడు అక్కడ ఎవరైనా అభ్యాసీలు ఉంటే వారిని కొద్దిసేపు కలిసేవారు. కాటేజీలో ఏ విధమైన కార్యకలాపాలు లేకపోవడంతో అక్కడి వాతావరణం, మబ్బులతో వర్షాలతో కూడిన చెన్నై వాతావరణంలాగే చప్పుడు లేకుండా ఉంది. దాదాపు ఈ నెలంతా మాస్టర్ కాటేజీలోనే ఉండిపోయారు.

ఉదయం పూట అల్పాహారం, వార్తలు వినడం లాంటి పనుల తర్వాత, మాస్టర్ బయట కూర్చున్నప్పుడు సోదరి ఎలిజబెత్ బాబూజీ గారి ఉత్తరాల్ని, వ్యాసాల్ని చదివి వినిపించేవారు. కొత్త మిషన్ ప్రచురణకై తను వీటిన్ననింటిని సేకరిస్తున్నారు. బయట కూర్చున్నప్పుడు సాదారణంగా మాస్టర్ నిశ్శబ్దంగా, నిద్రావస్థలో ఉండేవారు. కానీ సోదరి ఎలిజబెత్ బాబూజీ వ్యాసాల్ని చదివి వినిపించడం ప్రారంభించాక, వారు అందులో బాగా లీనమయ్యేవారు. అభ్యాసీలు వారి చుట్టూ తమ కళ్ళు మూసుకొని కూర్చోవడంతో అక్కడి వాతవరణం, సంపూర్ణంగా ప్రశాంతంగా ఉండేది. చదవడం పూర్తయ్యాక మాస్టర్‌గారి ముఖంలో ప్రస్ఫుటమైన తేజస్సుని మనం గమనించవచ్చు, వారు అభ్యాసీలని సంతోషంగా కలిసి తన గదికి వెళ్ళిపోయేవారు. సాధారణంగా ఉండే తన దినచర్యలో ఇది ఆహ్వానించదగ్గ మార్పు, మాస్టర్ దీనిని బాగా ఆస్వాదిస్తున్నారు.





## ఆఫ్రికన్ సెమినార్ – 'ఐక్యతతో ఉండటం'

### ఆగస్టు 13–21, 2014

ఒక వారం పాటు జరిగిన, ఫ్రెంచ్ మాట్లాడే ఆఫ్రికా దేశాల అభ్యాసీలకై ఉద్దేశించిన సెమినార్‌కు అంగోలా, కామెరూన్, కాంగో (బ్రజ్జవిల్లె), కోట్–డి ఐవోరి (ఐవొరీ కోస్ట్) మరియు గాబొన్ దేశాల నుండి వచ్చిన 12 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఈ సెమినార్ సందర్భంగా 'ఐక్యతతో ఉండటం' యొక్క ప్రాముఖ్యాన్ని ప్రస్తావించే ఎన్నిక చేసిన కొన్ని విస్పర్స్ సందేశాలపై సవివరంగా చర్చించారు. కోట్–డి ఐవోరి నుంచి వచ్చిన ఒక అభ్యాసీ సోదరిని అంగోలా నుండి వచ్చిన ఒక సోదర అభ్యాసీనీ మాస్టర్ ప్రిఫెక్ట్స్‌గా చేశారు.

సెమినార్ ముగియడానికి ఒక రోజు ముందు, మాస్టర్ వాళ్ళందరినీ కాటేజీకి ఆహ్వానించి ఒక సిట్టింగ్ ఇవ్వడం జరిగింది, అది ప్రశాంతమైన, గాఢమైన సిట్టింగ్. సాధన ప్రాముఖ్యతను తెలిపే మరియు – అవచూషణ, జాగృతం చేసే వివిధ అంశాలపై సో॥ కమలేష్‌తో ప్రశ్నోత్తర కార్యక్రమం జరిగింది. వారు తమ ఉపన్యాసాన్ని ముగించేలోపు అందరూ ఒక గాఢమైన ఆధ్యాత్మిక స్థితిలో నిమగ్నమయ్యారు.

## ఓనం ఉత్సవాలు

### సెప్టెంబర్ 6–8, 2014

కేరళ వారి పండగైన 'ఓనం' ని మాస్టర్‌తో జరుపుకోవడానికి దాదాపు 350 మంది అభ్యాసీలు కేరళ నుండి వచ్చారు. తిరుఓనం (సెప్టెంబర్ 7) రోజున అభ్యాసీలు మాస్టర్ కాటేజీ గేట్ ముందు ఒక పూల ముగ్గును వేశారు. మాస్టర్ దానిని చూడటానికి బయటకు వచ్చి అభ్యాసీలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మాస్టర్ అభ్యాసీలను ఉద్దేశించి మాట్లాడుతూ, సంస్కృతి, భాష మరియు మతాలకు అతీతంగా, ఐక్యత మరియు సామరస్య ఆవశ్యకత గురించి మాట్లాడి అందరికీ ఓనం శుభాకాంక్షలు తెలిపారు. ఆశ్రమ వంటశాలలో స్వయంసేవకులు, ఆదివారం సత్సంగ్‌కి హాజరైన 3000 మంది అభ్యాసీలకై ఓనం ప్రత్యేక వంటల్ని వండారు. సాయంత్రం ధ్యాన మందిరంలో సోదరి అభ్యాసీలు ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు, దీనిని మాస్టర్‌గారు తన కాటేజీ నుండి వీక్షించి ఆస్వాదించారు. 8 వ తేదీ వేసిన మరో పూల ముగ్గుని చూడటానికి మాస్టర్‌గారు బయటకు వచ్చారు, కేరళ నుండి వచ్చిన అభ్యాసీలతో మాస్టర్ తన కాటేజీలో కలిశారు.

## తమిళనాడు, కర్ణాటక ప్రిఫెక్ట్స్ సెమినార్,

### 23–27, సెప్టెంబర్ 2014

ఐదు రోజుల పాటు మణపక్కంలో నిర్వహించిన సెమినార్‌లో దాదాపు 400 మంది ప్రిఫెక్ట్స్ పాల్గొన్నారు. సో॥ కమలేష్ ప్రతిరోజూ ఉ॥ 9 గం॥ సత్సంగ్ నిర్వహించేవారు, వారు నాలుగు రోజులు ప్రిఫెక్ట్స్‌ని ఉద్దేశించి మాట్లాడారు, అలాగే ప్రిఫెక్ట్స్ అడిగిన ముఖ్యమైన ప్రశ్నలకి సమాధానమిచ్చేవారు. మూడవరోజు మాస్టర్, సెమినార్ థీమ్ అయిన 'నమ్రత' అంశంపై ఉపన్యసించారు. నమ్రత అంటే అంతరంగంగా మరియు బాహ్యంగా ఒకేలా ఉండటం, మరియు మనకి మనం నిజబద్ధులమై ఉండటం అని వారు చెప్పారు. ప్రిఫెక్ట్‌గా, సీనియర్ ప్రిఫెక్ట్‌గా, మిషన్ సెక్రటరీ లేదా అధ్యక్షునిగా తన హోదా గురించి తాను ఎప్పుడూ ఆలోచించలేదని, బాబూజీ శిష్యునిగా ఉండటమే తనకు తృప్తి అని వారన్నారు. తన జీవితం మిషన్ పనికే అంకితమైందనీ, తను చేసిన పని వల్ల బాబూజీ గారి ముఖంలో కనిపించే చిరునవ్వు తనకు అమిత ఆనందాన్ని ఇస్తుందనీ, అదే తనకు గొప్ప బహుమతి అని మాస్టర్ చెప్పారు.

సెమినార్‌లో మాస్టర్ ప్రిఫెక్ట్స్‌తో ఉండలేకపోయినప్పటికీ, ఫెసిలిటేటర్స్ ద్వారా ఆ రోజు జరిగిన విషయాలను తెలుసుకునేవారు. ప్రిఫెక్ట్స్ ఆదర్శవంతంగా (Role Model) ఉండాలని ఒక ఇష్టాగోష్టిలో మాస్టర్ చెప్పారు. మాస్టర్‌ని మన అంతరంగంలోకి తీసుకొని వారి బోధనల్ని (బాహ్యంగా) ఆచరణలో పెట్టాలని మాస్టర్ చెప్పారు – ఇది మనందరం ఆచరణలో పెట్టవలసిన గాఢమైన సందేశం.











సో॥ కమలేష్ తొలి ఉపన్యాసంలో, కొత్తగా చేరిన అభ్యాసీలు మిషన్‌లో కొనసాగడానికి తొలినాళ్ళలో వారిపట్ల ప్రిఫెక్ట్స్ నడవడిక యొక్క ప్రభావం గురించి మాట్లాడారు. మిగతా రోజులు సో॥ కమలేష్ అభ్యాసీలు కండీషన్‌ని చదవడం, విస్పర్స్ సందేశాల ప్రాముఖ్యత మరియు మారుతున్న ప్రస్తుత పరిస్థితులలో క్రమబద్ధమైన, ఖచ్చితమైన సాధనలో అభ్యాసీ పాత్ర – అనే అంశాలపై ఉపన్యసించారు. వారు స్వీకరించడం (Acceptance) గురించి కూడా మాట్లాడారు. నమ్రత, సద్భక్తి, నిజాయితీ – ఈ గుణాలు " స్వీకరించడానికి " మనకు ఎలా సహాయపడతాయో వివరిస్తూ, దురదృష్టవశాత్తు మనం దురభిమానం, ద్వేషం, పక్షపాత ధోరణి లాంటి భారమైన గుణాల్ని కలిగి ఉన్నామని చెప్పారు. ఇతరుల పట్ల సహనాన్ని అలవర్చుకోవాలని, అది మనలో స్వీకరణ గుణం అలవర్చికోవడానికి సహాయపడుతుందని చెప్పారు.

కేవలం తమ మాతృభాష మాత్రమే తెలిసిన ప్రిఫెక్ట్స్ కోసం, మాస్టర్ మరియు సో॥ కమలేష్ ఇచ్చిన ఉపన్యాసాలని కన్నడ, తమిళ భాషలలోకి తర్జుమా చేశారు. గ్రూప్ డిస్కషన్స్, ఒకరికొకరు సిట్టింగ్ ఇవ్వడం, వివిధ వాలంటీర్ వర్క్‌లో ప్రిఫెక్ట్స్ పాల్గొన్నారు –ఇవి జట్టుగా పనిచేయడంలో ఉన్న ఆనందాన్ని వారికి తెలియజేసింది.

## అక్టోబర్ 2014

### చైనీస్ సెమినార్

### అక్టోబర్ 2–6, 2014

మెయిన్‌లాండ్ చైనా నుండి 113 మంది, టర్కీ నుండి ముగ్గురు, సౌత్ ఆఫ్రికా నుండి 16 మంది మణపక్కంలో జరిగిన సెమినార్‌లో పాల్గొన్నారు. ఈ సెమినార్‌లో భాగంగా సో॥ కమలేష్ మూడు రోజులు ఉపన్యసించారు, అక్టోబర్ 5 న వారు అందరితో ఒక ప్రశ్నోత్తర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్సాహభరితమైన ఈ సెషన్స్‌ని అందరూ ఆస్వాదించారు, బాగా ప్రశంసించారు. వారు చైనీస్ మరియు ఆఫ్రికన్ ప్రిఫెక్ట్స్‌తో రెండు సార్లు సమావేశమయ్యారు – విలువైన విషయాలపై చర్చించడం జరిగింది.

చివరిరోజు సాయంత్రం చైనీస్ అభ్యాసీలు ప్రత్యేకంగా చేసిన చైనీస్ వంటకాలతో లైబ్రరీ డాబాపై డిన్నర్ ఏర్పాటు చేశారు, సో॥ కమలేష్ ఈ విందుకు గౌరవ అతిథిగా పాల్గొన్నారు. సాయంత్రం సత్సంగ్ తర్వాత అభ్యాసీలు కాటేజీ ఆవరణలో మాస్టర్‌తో విలువైన సమయాన్ని గడిపేవారు. ఐదు రోజుల సెమినార్ తర్వాత అక్టోబర్ 7 నుండి 11 వ తేదీ వరకు 65 మంది చైనీస్ అభ్యాసీలు సత్కోల్ సందర్శించారు.








## ప్రధమ వార్షికోత్సవములు, VGTM రీజనల్ ఆశ్రమము, ఆంధ్రప్రదేశ్

ఒక చిన్న భండారా ను తలపించే విధంగా, 5 సెంటర్లు, 20 సబ్ సెంటర్లనుండి వచ్చిన సుమారు 1000 మంది అభ్యాసులతో సెప్టెంబర్ 7 వ తారీఖున ఈ ఉత్సవము, గొప్ప ఔత్సుక్యము , జిజ్ఞాస తో జరుపబడినది. ఈ సందర్భముగా పలు ప్రసంగాలు, 3 సత్సంగాలు నిర్వహించబడినవి. ప్రేమ, భక్తి సందేశముగా నిర్వహించిన నాటికలు, గుంటూరు, విజయవాడ సెంటర్లకు చెందిన పిల్లలు నిర్వహించిన గోపికలతో కృష్ణుడు నృత్య ప్రదర్శన, మంచి పద్యములు మరియు హృదయపూర్వకంగా అభ్యాసులు పాడిన పాటలతో ఆధ్యాత్మిక తేజస్సు తో అభ్యాసుల హృదయాలు నింపబడినవి.

## సహజ మార్గ క్విజ్, నవ్సారి, గుజరాత్




భారత దేశములో ప్రఖ్యాతిగాంచిన "కౌన్ బనేగా కరోడ్ పతి" అనే టెలివిజన్ కార్యక్రమము మాదిరిగా అక్టోబర్ 5, 2014 వ తారీఖున సహజ మార్గ క్విజ్ కార్యక్రమము నవ్సారి కేంద్రములో నిర్వహించబడినది. అభ్యాసులలో క్రొత్త ఉత్సాహమును నింపడానికి ఉద్దేశింపబడిన ఈ ఆలోచన ఫలితమే ఈ వినూత్నమైన, ఆకర్షణీయమైన క్విజ్ కార్యక్రమ రూపకల్పన. అభ్యాసీ సోదరులు రూపొందించిన ఈ కంప్యూటర్ కార్యక్రమంలో, అన్ని ప్రశ్నలు సహజ మార్గ సాధన, మిషన్ మీద ఆధారపడి పొందుపరచబడినవి. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఉత్సాహం చూపించిన అభ్యాసులలో 9 మంది ఎంపిక చేయబడ్డారు. 13 ప్రశ్నలు అడగబడినవి. ప్రతీ ఒక్కరు ఈ కార్యక్రమములో ఉత్సాహముగా పాల్గొన్నారు. మిషన్ పుస్తకములు, మాస్టర్ గారి ఫోటోలు, సి.డిలు , డి.వి.డి లు బహుమతులుగా ఇవ్వబడ్డాయి.

## సేవ చెయ్యడానికి సిద్ధంగా ఉండండి: నంధ్యాల ఆశ్రమము, ఆంధ్రప్రదేశ్

ఈ జోన్ లో సేవలనందిస్తున్న 170 మంది వాలంటీర్లకు 3 రోజుల పాటు సెప్టెంబర్ 12 నుండి 14 వరకు గెట్–టుగెదర్ కార్యక్రమము నిర్వహించబడినది. ఇందులో పాల్గొన్నవారందరు సుమారు ఒక నెల ముందునుంచి బాగా సన్నద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమమును 15 మంది సభ్యులతో కూడిన బృందముతో జోనల్–ఇన్–చార్జ్ సోదరులు గంగాధర్ గారు , సోదరులు కమలేష్ పటేల్ గారి నిరంతర ప్రేమ పూర్వకమైన మార్గదర్శకత్వంలో నిర్వహించారు.

ప్రేమ, సేవ మరియు ఐకమత్యం అనే 3 ముఖ్య అంశాలపై దృష్టి కేంద్రీకరించబడినది. ఈ ముఖ్య విషయాల ప్రత్యేకతను గుర్తించుట మరియు అభ్యాసులలో వీటిని జాగురూకతతో అభివృద్ధి పరచుటకు ఇటీవల వచ్చిన గ్లింప్సెస్ , విష్పర్ సందేశాలు, మాస్టర్ గారి ప్రసంగాలు (డి.వి.డి) మొదలైనవి ఎంతగానో దోహదపడినవి.

ప్రతీ రోజు సత్సంగము తరువాత 10 నిమిషములు నిశ్శబ్దము పాటించడము, గ్లింప్సెస్ చూడటంతో మొదలయ్యేది. రోజులో నిర్దేశింపబడిన చాలా సెషన్స్ లో, ప్రతీ సెషన్ లో ఎంపిక చేయబడిన విషయమునకు సంబంధించిన విష్పర్ మెసేజ్ చదవబడీ, అభ్యాసులను వైబ్రేటరీ ప్రభావమును అనుభవములోనికి తెచ్చుకొనమనీ, వారి అనుభూతిని, అనుభవమును వ్రాయవలసినదిగా కోరడమైనది. వారి తమ ఆంతరింగిక స్థితి క్రమంగా మారడం గమనించారు.

"Slices Of Eterntiy" (స్లైసెస్ ఆఫ్ ఎటర్నిటీ) మరియు "ఒక మనిషి ఎలా మార్పును తీసుకొని రావచ్చును" అనే స్ఫూర్తిదాయక మైన వీడియోలు ప్రదర్శించబడినవి. "ఒక ఉడుత వేసవిని సృష్టించినట్లుగానే, ఒక మనిషి మార్పును తీసుకొనిరాగలడు" అని మాస్టర్ గారు చెప్పిన రీతిలో ఇది ఉంది. రొజువారీ కార్యక్రమల అనంతరం ప్రిఫెక్ట్ ల సమావేశం, యువత సమావేశం నిర్వహించబడుతూ ఉండేవి.

తనను తాను మర్చిపోయి, తన గురువర్యులనే తలుచుకొంటూ మానవాళికి మాస్టర్ గారు చేస్తున్న సేవ మనందరికీ ఒక గొప్ప ఉదాహరణ, మనం పని చేస్తున్నప్పుడు వారు మన ముందే ఉన్నారన్న భావనతో ఉన్నట్లైతే మనం కూడా వారిని అనుకరించగలం.

ఒక వారం రోజుల తరువాత స్పందన (Feedback) సేకరించబడినది. అభ్యాసులు మాస్టర్ గారి ప్రేమలో కట్టుబడి ఉన్న వారై, వారి సాధనను శ్రద్ధగా అభివృద్ధి చేసుకొనడానికి, వారి వారి సెంటర్స్‌లో పని చేస్తున్నప్పుడు సేవాభావాన్ని ప్రేమతో పెంపొందిచదలచిరి.

## ప్రిఫెక్ట్‌ల సమావేశం

### ఉత్తరాఖండ్



ఆగష్టు 30, 31 తారీఖులలో, సత్కోల్ హిమాలయన్ ఆశ్రమములో జోన్–18 కు చెందిన సెంటర్–ఇన్–చార్జ్ లకు, ప్రిఫెక్ట్–ఇన్–చార్జ్ లకు ఆ ప్రాంత జోనల్–ఇన్–చార్జ్ 2 రోజుల గెట్–టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న 18 మంది, వారి వారి సెంటర్లలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను చర్చించారు. "సమయస్ఫూర్తిగా ఎలా మన హృదయమును ఉపయోగించవచ్చును" అనే విషయంపై నిర్ధిష్టమైన అవగాహనతో కార్యక్రమం ముగిసింది. అద్భుతమైన ఐక్యతా బంధం ప్రస్ఫుటంగా కనిపించింది.

### కాకినాడ, ఆంధ్రప్రదేశ్

సెప్టెంబర్ 13 వ తారీఖున , కాకినాడ ఆశ్రమములో, ఎ.పి–1B జోన్ కు చెందిన 25 మంది ప్రిఫెక్ట్ ల సమావేశం జరిగినది. ఉదయం 9 గం|| సత్సంగ్ తరువాత, జోనల్–ఇన్–చార్జ్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, సోదరులు కమలేష్ పటేల్ గారితో తను జరిపిన సంభాషణలలో ముఖ్యమైన విషయాలను ప్రస్తావించారు. సిట్టింగ్స్ ఎలా ఇవ్వాలి, కండీషన్ ను ఎలా చదవాలి, సిట్టింగ్ ఇస్తున్నప్పుడు ఇచ్చే ఆలోచన యొక్క పాత్ర, ప్రిఫెక్ట్ యొక్క సౌశీల్య నిర్మాణం, విస్పర్ సందేశముల యొక్క ప్రాముఖ్యత మొదలగు విషయములు చర్చింపబడినవి. కాకినాడ కు సుమారు 22 కిలో మీటర్ల దూరంలో ఉన్న అమరవల్లి ఆశ్రమంలో జరిగిన ఈ కార్యక్రమం, సత్సంగ్ తర్వాత మధ్యాహ్న భోజనము తో ముగిసినది. డిసెంబర్ 13వ తారీఖున, విశాఖపట్నం జిల్లా ఎ.జె.ఆర్ నగర్ లో తరువాతి సమావేశం జరుప నిర్ణయింపబడినది.



### బిల్వారా, రాజస్థాన్ ఈస్ట్ ఆశ్రమమునకు జోనల్–ఇన్–చార్జ్ పర్యటన

సెప్టెంబర్ 28 వ తారీఖున , ప్రిఫెక్ట్ పూరన్ మాల్ బైండ తో కలసి, జోన్ 7B జోనల్–ఇన్–చార్జ్ డా|| జె. మధుకర్ కొచ్చర్ బిల్వారా ఆశ్రమాన్ని సందర్శించారు. 116 మంది అభ్యాసులు సత్సంగానికి హాజరయ్యారు. మాస్టర్ గారితో తాను గడిపిన మధుర సంఘటనలను సోదరులు కొచ్చర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఒక అభ్యాసిపై మాస్టర్ గారి పని, ఆ అభ్యాసి మిషన్ లో చేరడానికి ముందే ప్రారంబమౌతుందనీ, మాస్టర్ గారే మనలను మిషన్ లోనికి తీసుకొని వస్తారని ఆయన చెప్పారు. ఆయన ప్రశ్నోత్తర కార్యక్రమంలో పాల్గొనడానికి అందరినీ ఉత్సాహపరిచారు, సందేహాలు లేకుండా ఉండడం ఆధ్యాత్మికంగా మంచి స్థితి అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ధ్యాన మందిరమునకు 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఆశ్రమ స్థలమును , బ్రంచ్ అయిన తరువాత సందర్శించారు. అక్కడ గడిపిన అరగంట సమయంలో, స్థలమును గూర్చి విస్తృతమైన చర్చ జరిపి, ఇంకా పూర్తిచేయవలసిఉన్న ఫార్మాలిటీ పనులను ప్రస్తావించారు. ఆయన బిల్వారా ఆశ్రమ సందర్శన అభ్యాసులలో మిషన్ కొరకు శ్రమలేకుండా పనిచేసెటట్లుగా ఉత్తేజింపజేసినది.

### నవరాత్రి ఉత్సవాలు, వడోదర, గుజరాత్

అక్టోబర్ 5 వ తారీఖున , వడోదర సెంటర్ పిల్లలు మరియు యువత కలసి నవరాత్రి ఉత్సవాలను జరుపుకొన్నారు. వీరిలో సుమారు 50 మంది సాంప్రదాయకమైన దుస్తులలో పాల్గొన్నారు. సత్సంగానంతరం పిల్లలు ఒకటిన్నర గంటలపాటు గర్బ నృత్యమును అత్యంత ఓజస్సుతో, ప్రేమ  మరియు సోదర భావంతో ప్రదర్శించారు. వారి నాట్యం మాస్టర్ గారికే సమర్పించినట్లుగా ఉంది. పిల్లలయొక్క ఉత్సాహమును చూసి, పెద్దలు కూడా వారితో జతగూడారు. ఆశ్రమంలో అల్పాహారానంతరం అందరూ నిష్క్రమించారు.





# యూ-కనెక్ట్ ప్రతిపాదన

## స్వయం అభివృద్ధి శిక్షణా కార్యక్రమం, సిక్కిం విశ్వ విద్యాలయం

శ్రీ రామ చంద్ర మిషన్ ఆధ్వర్యం లో నిర్వహించబడే యూ-కనెక్ట్



ప్రతిపాదనలో భాగంగా, "ఆధ్యాత్మికతలో స్వయం అభివృద్ధి - ఒక ప్రయోగాత్మకమైన సాధన" అనే ఆప్షనల్ కోర్స్ ను సిక్కిం విశ్వవిద్యాలయం ప్రారంభించింది. యూ-కనెక్ట్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యము, యువతచే ఉత్తేజపరచే విలువలతో కూడిన జీవితాన్ని, ఆధ్యాత్మిక లక్ష్యము మరియు మంచి విలువలతో కూడిన భౌతిక జీవితమును అందించుట పాటు దేశాభివృద్ధికి పాటుపడడం.

ఆత్మ శోధన, స్వయం విమర్శ, ధ్యానం అనే అంశాలపై విధ్యార్థులకు సరియైన శిక్షణను ఇచ్చేటట్లుగా తీర్చిదిద్దబడిన ఈ కోర్స్ ద్వారా వారిలో మంచి విలువలు అభివృద్ధి చేయడం, సహజమైన పద్ధతిలో ఆంతరంగిక మార్పును తీసుకొనిరావడము ముఖ్య అంశములు. విలువలు, మనలోని నిజమైన పరమాత్మను గూర్చి తెలుసుకొనుట, యోగా, ఆధ్యాత్మికత యొక్క ప్రాథమిక అవగాహన, ఆలోచన యొక్క శక్తి, ధ్యాన పద్ధతులు, జీవితం మరియు జీవన పద్ధతి, సమర్థత, మనము ఎంచుకొనే పద్ధతులు మరియు ప్రేమ అనే అంశాలు ఈ కోర్సు లో చేర్చబడినవి.

సెప్టెంబర్ 6వ తారీఖున ఈ కోర్సును, సోదరులు హర్షల్ జవల్ (పూణె), మిశల్ మెహత ( కోల్‌కత్తా ), రవి తెలంగ్ (సిక్కిం) మరియు సోదరి ఎలిజెబెత్ కింగ్స్‌నార్త్ (చెన్నై) లచే ప్రారంభించబడినది. ఈ కోర్స్ పట్ల విద్యార్థుల స్పందన సానుకూలంగా, ఉత్సాహవంతముగా ఉంది. తమ అవసరాలకు అనుగుణంగా కోర్సులో మార్పులకై వారు కూడా కలిసి పనిచేశారు.

## ఉపాధ్యాయులు మరియు సహాయకుల శిక్షణా తరగతి శిబిరం (వర్క్ షాప్ ) , పుల్గావ్ ఆశ్రమం, మహారాష్ట్ర

ఆగష్టు 17, 18 తారీఖులలో 24 మంది యూ-కౌనెక్ట్ ఉపాధ్యాయులకు, సహాయకులకు ఒక శిక్షణా తరగతి శిబిరాన్ని పుల్గావ్ ఆశ్రమంలో నిర్వహించారు. నాగపూర్, చంద్రాపూర్, వార్ధ, రాయపూర్ ( ఛత్తీస్ గఢ్ ), యవత్మల్ మరియు పుల్గావ్ సెంటర్ల నుండి స్వయం సేవకులు పాల్గొన్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని, శ్రీధర్ థోడా ( ముంబయి ) నిర్వహించగా, సుధీర్ అకోజ్వర్ ( చంద్రపూర్ సెంటర్-ఇన్-చార్జ్ ) సమన్వయకర్త గా వ్యవహరించారు, జోనల్-ఇన్-చార్జ్ సోదరులు ఆర్. రాజేంద్రన్ మరియు పుల్గావ్ సెంటర్ స్వయంసేవకులు ఉత్సాహంగా ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అభ్యాసులు గ్రూపులుగా విడిపోయి, ఒక మాక్ సెషన్, ఆటలు మరియు ఇతర కార్యక్రమాల్ని నిర్వహించారు.




ప్రాంతీయ భాషయైన మరాఠీలో ఒక పవర్ పాయింట్ ప్రసెంటేషన్ తో ఒక సెషన్ నిర్వహించబడినది. ముగింపు కార్యక్రమంలో భవిష్యత్ వ్యూహాలని (Road Map) రచించారు, ఉపాధ్యాయులు తమ ఉత్సాహాన్ని వ్యక్తపరిచారు.

## నాచిపలయం ఆశ్రమం, కోయంబత్తూర్, తమిళనాడు

ఆగష్టు 15-17, నాచిపాలయం ఆశ్రమంలో నిర్వహించిన 3 రోజుల యూ-కనెక్ట్ కార్యక్రమమునకు , తమిళనాడు మరియు కేరళల నుండి సుమారు 100 మంది అభ్యాసులు హాజరయ్యారు. అందరినీ జాగృతపరిచే ఒక చిన్న కార్యక్రమం తరువాత, చెన్నై సెంటర్ నుండి వచ్చిన సోదరులు శ్రీరామన్ మరియు కృష్ణన్ లు యూ-కనెక్ట్ ప్రాథమిక లక్ష్యము, సంస్థలను ఎలా అనుగమించాలీ, సమన్వయకర్తల, ఉపాధ్యాయుల మరియు సహాయకుల పాత్రలు మరియు విధులు అనే అంశములపై మిగిలిన సెషన్స్ ను నిర్వహించారు. వారు మాక్ సెషన్స్ ను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారందరిని 12 గ్రూపులుగా విడగొట్టి, యూ-కనెక్ట్ కోర్స్ పాఠ్యాంశములలో నుండి ఒక్కొక్క చాప్టర్ ను ఒక్కొక్క గ్రూపు నకు ఇచ్చారు.

వివిధ విషయములపై రెండవ, మూడవ రోజులలో ప్రతీ గ్రూపు మాక్ సెషన్ ను ప్రదర్శించినది. ఈ కార్యక్రమమునకు సంబంధించిన స్పందన కార్యక్రమము మరియు తరువాతి కార్యప్రణాళికలతో ముగింపు కార్యక్రమము జరిగినది. కళాశాలలో సెషన్స్‌ను నిర్వహించడానికి కావలసిన విశ్వాసం మరియు సమర్థతను ఈ కార్యక్రమం అందించింది.



యూ-కనెక్ట్ కార్యక్రమమును మీ సెంటర్ లో ఎలా ప్రారంభించాలో తెలుసుకోవడానికి uconnect@srcm.org కు ఇ-మెయిల్ చెయ్యవలెను. లేదా మీ జోనల్-ఇన్-చార్జ్ ను సంప్రదించగలరు.

## యువజన కార్యక్రమాలు

### తిరుచ్చి, తమిళనాడు



ఆగస్ట్ 16 – 17 తేదీల్లో తిరుచ్చి ఆశ్రమం లో రెండు రోజుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోన్ 2B కి చెందిన 18 నుండి 35 సంవత్సరాల వయసుగల 47 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సేచురోపతి, ఆత్మా శోధన, జట్టుతో కలిసి పనిచేయడం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం వంటి అంశాలు ఈ కార్యక్రమంలో పొందుపరిచారు. కిచెన్ వాలంటీర్లు నిప్పు ఉపయోగించకుండా వంట చేశారు.

ధ్యానం, సహజమార్గ సాధన యొక్క ప్రాముఖ్యత పునరుద్ఘాటించే అంశాలు ఈ కార్యక్రమంలో పొందుపరిచారు. ఈ ప్రసంగాలు పాల్గొన్నవారిలో ధైర్యంగా ముందుకు వెళ్ళే చైతన్యాన్ని ప్రేరేపించాయి. మాస్టర్ చెప్పిన "మీలోని సింహాన్ని గర్జించనివ్వండి" మాట అందరిలో స్ఫూర్తిని నింపింది.

### బెంగుళూరు, కర్ణాటక

కమ్యూనికేషన్ అనే అంశం మీద జరిగిన ఒక రోజు కార్యక్రమంలో పాల్గొనడానికి సెప్టెంబర్ 21 న 35 మంది యువకులు బనశంకరి ఆశ్రమం లో సమావేశమయ్యారు. అంతరాత్మతో సంభాషించడం, ఇతరులతో సంభాషించడం, పరధ్యానం లేకుండా వినడం యొక్క ప్రాముఖ్యత, ఇతరులతో సహజమార్గం గురించి మాట్లాడటం వంటి విషయాలు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. పాల్గొన్న వారికి మరింత స్పష్టత కలిగించడం కోసం ఈ అంశానికి సంబంధించి మాస్టర్ గారు చేసిన ప్రసంగాలు కలిగిన విడియోలు ప్రదర్శించారు.

అంతరాత్మతో సంభాషణ అంశంలో భాగంగా, అందరికీ విస్పర్స్ నుండి ఒక సందేశాన్ని చదివి దానిమీద ధ్యానించమని చెప్పారు. ఫలితంగా వచ్చిన ఆలోచనలు, కలిగిన భావాలని తమ భాగస్వామితో పంచుకోమన్నారు. "ఫ్లిప్పింగ్ ది స్విచ్" ఆట వివిధ సందర్భాలలో సంభాషించే అంశాన్ని పరీక్షించింది. మరో ఆట చక్కగా వినడం యొక్క పాముఖ్యత, కావలసిన నైపుణ్యం గురించి వివరించింది.

ప్రతీ జట్టుకి మాస్టర్ గారు వివిధ సందర్భాలలో నిర్దిష్ట శ్రోతలని ఉద్దేశించి చేసిన ప్రసంగాలను వినిపించారు. జట్టు సభ్యులందరు మాస్టర్ గారి ప్రసంగం గురించి చర్చించుకున్నాక, జట్టులో ఒకరు ప్రసంగం గురించి మాట్లాడారు. "ఓహ్" ఆట ద్వారా ఒక పదం యొక్క భావం ఉఛ్చారణ, శృతి, ముఖ కవళికలు ఇత్యాదుల వలన ఎలా మారుతుందో వివరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారందరికీ సహజమార్గ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకోవడానికి తప్పనిసరిగా చదవ వలసిన పుస్తకాలని సూచించారు. వాలంటీర్లందరూ ఆదివారం సత్సంగం తరువాత ఒక అర గంట పుస్తకాలు చదవమని సూచించారు.

## వ్యాసరచన మూల్యాంకన సదస్సు

2014 సంవత్సరానికి ముగిసిన వ్యాసరచన పోటీల మూల్యాంకన జోనల్ స్థాయిలో నిర్వహించారు.

### భోపాల్, మధ్య ప్రదేశ్, జోన్ 8A



మూల్యాంకనానికి సంబంధించిన మార్గదర్శక సూత్రాల మీద అవగాహన కలిగించడం ఈ సమావేశం యొక్క ఉద్దేశ్యం.

కొందరు వక్తలు చేసిన ప్రసంగాల తరువాత, అందరినీ కొన్ని ప్రశ్నలకి జవాబులు వ్రాయవన్నారు. తద్వారా కొన్ని సందేహాలు నివృత్తి కావడానికి దోహద పడింది. ఇందులో పాల్గొన్నవారందరి చేత కొన్ని నమూనా వ్యాసాలని మూల్యాంకన చేయించిన తరువాత, మూల్యాంకన విధానం, వివిధ ప్రమాణాలు తెలియజేశారు. అనంతరం పాల్గొన్న వారందరి చేత క్రొత్తగా నేర్చుకున్న మార్గదర్శకాలని దృష్టిలో ఉంచుకుని పునః మూల్యాంకన చేయించారు. ఈ సమావేశం కార్యనిర్వాహకులైన శుదర్శన్ సింగ్ (బహేరి కేంద్రం), డా. రాజీవ్ కుమార్ (ఆగ్రా కేంద్రం) మరియూ వినోద్ కుమార్ (సీతాపూర్ కేంద్రం) ల తో ఇష్టా గోష్టితో ముగిసింది.

### ఘజియాబాద్, ఉత్తర్ ప్రదేశ్, జోన్ 12A

సెప్టెంబర్ 27, 28 తేదీల్లో మూల్యాంకన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో చుట్టుప్రక్కల కేంద్రాలనుండి యాభై మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ముందుగా 700 వ్యాసాల నుండి 450 వ్యాసాలని ఎన్నిక చేశారు. వాటినుండి 40 వ్యాసాలని ఆశ్రమ ప్రధాన కేంద్రమైన చెన్నైలోని మణపక్కానికి పంపించారు.





# సాధన క్రమబద్ధీకరణ

## గుర్గావ్, ఢిల్లీ

ఢిల్లీ లోని జోనల్ ఆశ్రమంలో ప్రతీ ఆదివారం ఉదయం "చైతన్యవంతమైన సాధన" అనే అంశం మీద హింది భాషలో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని 3 గంటల పాటు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ఆగష్ట్ నెలలో మొదలు పెట్టారు. ఈ కార్యక్రమాన్ని ఆదివారం సత్సంగ్ తర్వాత నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకూ నిర్వహించిన అంశాలు: సహజమార్గ మౌళికాంశాలు, గురువు, సోదరభావం, దినచర్య వ్రాయడం, నిర్మలీకరణ, వ్యక్తిత్వ వికాసానికి కావలసిన సాధనములు మరియూ ధ్యానం. దశాదేశాలని అక్టోబర్ నెలలో నిర్వహిస్తారు. అభ్యాసీల మౌళిక సాధనలో నూతన చైతన్యం తీసుకురావడం ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం. ఈ విధానం అభ్యాసీలలో సాధన పట్ల స్పష్టత కలిగించడ మే కాకుండా వారిలోని బిడియాన్ని తగ్గించి అందరితో సమర్ధవంతంగా సంభాషించడానికీ, సోదరభావాన్ని అనుభూతిచెందడానికీ దోహద పడుతోంది.



## ఒంగోలు, ఆంధ్రప్రదేశ్

సాధన క్రమబద్ధీకరణ లో భాగంగా, సెప్టెంబర్ 27 నుండి, అక్టోబర్ 4 వరకూ 7 రోజుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 18 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. సాధనకి సంబంధించిన అన్ని అంశాలు, నిరంతర స్మృతి, దశాదేశాలు వంటి అంశాలు కూలంకషంగా డీవీడీ లు, ప్రజంటేషన్ల సహాయంతో చేశారు. సో॥ యం. భాస్కర్ గారు (సెంటర్ ఇన్-చార్జ్) ఈ కార్యక్రమం లో పూర్తిగా పాల్గొని అభ్యాసీలని ఉత్తేజపరిచారు.



## కరుమాతమ్‌పట్టి, తమిళనాడు పశ్చిమం

సెప్టెంబర్ 21 తేదీ కొయంబతూర్ కి 20 కిలోమీటర్ల దూరం లోని కరుమాతంపట్టి కేంద్రం నుండి 30 మంది అభ్యాసీలు "అనుభవాలని పంచుకోవడం" (షేరింగ్ ఆఫ్ ఎక్స్‌పీరియన్సెస్) కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సో॥ ఏ. కే. ముత్తు లక్ష్మి గారు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సహజ మార్గ సాధన మొదలు పెట్టిన తరువాత మనలో కలిగిన మార్పుల మీద దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యాసీలు పంచుకున్న కొన్ని గుణాలు: ప్రేమ ఎక్కువవడం, మాస్టర్ గారి పట్ల విశ్వాశం, కోపం తగ్గడం, అసూయ తగ్గడం, ఓర్పు పెరగడం, క్షమ, ఆత్మ విశ్వాసం, ఆందోళనలు తగ్గడం, సరళత పెరగడం మరియూ సోదరభావం బలపడటం. అభ్యాసీలు తమ అనుభవాలని వినడం



చాలా ఆసక్తికరంగా జరిగింది. అందరూ ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆనందించారు.

## గుల్బర్గా, కర్ణాటక

సెప్టెంబర్ 6, 7 తేదీల్లో మిషన్ సాహిత్యాన్ని చదవడం యొక్క ప్రాముఖ్యత మీద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుల్బర్గా, బీదర్, హుమ్నాబాద్, చంగ్‌లెర్, చితాపూర్, శేడం, చించోలి, షోరాపూర్, గోగి మరియూ ఇతర కేంద్రాల నుండి 150 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఉదయం సత్సంగ్ తరువాత చాలా ఉదాహరణలతో, గ్రాఫిక్ డిజైన్లతో, మాస్టర్ గారు వివిధ సందర్భాలలో చేసిన ప్రసంగాల ఆడియో – వీడియో ల ద్వారా ఒక విస్తారమైన ప్రదర్శన ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంకాలం సత్సంగంతో ఈ కార్యక్రమం ముగిసింది. ఇందులో పాల్గొన్న అభ్యాసీలందరూ తమ ఆనందాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమం చాలా ఉపయోగకరంగా ఉందని చెప్పారు.

## తిరుచ్చి, తమిళనాడు తూర్పు

సెప్టెంబర్ 14 న కేంద్రాల పూర్ణ దిన సమావేశం నిర్వహించారు. జోన్ 2B లోని 3 కేంద్రాలైన విల్లుపురం, తిరుచ్చి, తంజావూర్‌లలో గత 3–4 నెలలుగా సోదరభావం పెంపొందించడం కోసం పూర్ణదిన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. లక్ష్య సాధన వైపు (టువార్డ్స్ రీచిం ది గోల్) అనే అంశంపై ఈ సదస్సు నిర్వహించారు. క్షమ, సంకల్పం, శరణాగతి, సేవ, విధేయత, నమ్మకం, సహకారం – సోదరభావం మరియూ ప్రేమ వంటి



అంశాల మీద సంసిద్ధులై వచ్చారు. చిన్న పిల్లలు, యువకులు చేసిన సాంస్కృతిక కార్యక్రమంతో ఈ సదస్సు మొదలు పెట్టారు. కార్యక్రమంలో పొందుపరచిన అంశాల మీద చర్చ తరువాత సాయంత్రం సత్సంగంతో ఈ కార్యక్రమం ముగిసింది.

## కడ్డలూర్, తమిళ్‌నాడు తూర్పు

సెప్టెంబర్ 21 న జరిగిన వార్షిక సమావేశంలో విల్లుపురం నైవేలి, పుదుచ్చేరి, కడ్డలూర్ మరియూ ఇతర ఉప కేంద్రాల నుండి సుమారు 120 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. SMSFఈ కి ధ్యాన మందిరం విరాళంగా ఇచ్చిన తరువాత జరిగిన పెద్ద కార్యక్రమం ఇదే. సహజమార్గ మౌళికాంశాల మీద సామూహిక చర్చా కార్యక్రమం తరువాత రియలైజేషన్ అంశం మీద ప్రసంగించారు. "ఇండియా ఇన్ ది వెస్ట్" డివిడి ప్రదర్శించిన తరువాత



కడ్డలూర్ నుండి వచ్చిన ఇద్దరు అభ్యాసీలు సో॥ ప్రశాంత్ వాసు వ్రాసిన "ఎట్ ది ఫీట్ ఆఫ్ ది మాస్టర్ – ది బికమింగ్ అఫ్ ఎ డిసైపిల్" పుస్తకం మీద ప్రదర్శన ఇచ్చారు.

## వడోదరా, గుజరాత్

వడోదరా నగరాన్ని 7 మండలాలుగా విభజించారు. ప్రతీ మండలంలో ఒక స్వయంసేవా బృందానికి వివిధ కార్యక్రమాలకై అప్పగించారు. సహజ మార్గ సాధన పరిణతి పెంచడానికి గృహ సమావేశాలు, ఓపెన్ హౌస్ మరియూ ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. సెప్టెంబర్ 13 న జీవితం యొక్క లక్ష్యం (గోల్ ఆఫ్ లైఫ్) అనే అంశం మీద జరిగిన సదస్సులో పాల్గొనడానికి వ ుకర్‌పుర, మన్జల్‌పుర కేంద్రాల నుండీ సుమారు 45 మంది అభ్యాసీలు వ చ్చారు. సత్సంగ్ తరువాత అభ్యాసీలందరినీ తమ జీవిత లక్ష్యాన్ని తమతమ డైరీలలో వ్రాయమన్నారు. అనంతరం వారికి 3 ప్రశ్నలు ఇచ్చి వాటి మీద ఆలోచించమని సూచించారు. సత్యోదయం పుస్తకం నుండి జీవితం యొక్క లక్ష్యం (గోల్ ఆఫ్ లైఫ్) అధ్యాయం లోని ఒక పేరా చదివిన తరువాత, పాల్గొన్న వారినందరినీ చిన్న చిన్న బృందాలుగా విభజించి వారికి అర్థమైన విషయాన్ని జట్టు సభ్యులతో పంచుకోమన్నారు. ఒక ప్రిఫెక్ట్ చదివిన దానిని గురించి మాట్లాడారు. అభ్యాసీలు తమ అనుభవాలని జంటలు గా అందరితో పంచుకున్నారు. తమకి క్రొత్తగా అర్థమైన జీవిత



లక్ష్యాన్ని అందరూ తమ డైరీలో మరలా వ్రాసుకున్నారు. ఈ సదస్సు చాలా ఫలప్రదంగా జరిగింది.

## తిరుప్పూర్, తమిళ్‌నాడు

అక్టోబర్ 5వ తేదీ చెట్టిపాలయం ఆశ్రమం లో ఉదయం సత్సంగం తరువాత సో॥ యన్. ప్రకాష్ గారు సెప్టెంబర్ సెలాఖరున మణపక్కం లో జరిగిన ప్రశిక్షకుల సదస్సు గురించి వివరించారు. ఉదయం అల్పాహారం తరువాత అక్కడ ఉన్న 600 మంది అభ్యాసీలు తాము సాధారణంగా సిట్టింగ్ తీసుకునే ప్రశిక్షకుల తో కలిసి చిన్న బృందాలుగా ఏర్పడ్డారు. కమలేష్ భాయ్ గారు సాధన ఒక నిర్దిష్ట సమయంలో చెయ్యాలని వక్కాణించారని వివరించారు. ఇంట్లో ధ్యానం చేసుకోవడం కుదరనివారు ఏదైన ఒక చోటా సమావేసమయ్యి ధ్యానం చేసుకోవాలని సూచించారు. సాధనలో ఉత్సాహాన్ని పెంచడం ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. కనీసం 10 రోజుల పాటు సాధన పట్టుదలతో చేసి తరువాత ఫలితాన్ని చూడాలని కమలేష్ భాయ్ గారు సూచించారు. చర్చ తరువాత అభ్యాసీలందరూ సాధన ఉత్సాహంగా చేయడం ఆచరణలో పెట్టాలని నిశ్చయించుకున్నారు. ప్రస్తుతం నగరం లో రెండు చోట్ల రోజూ ఉదయం 6 గం॥ సత్సంగం జరుగుతోంది.

## విట్టల్, కర్ణాటక కోస్తా

సెప్టెంబర్ 21న 'లక్ష్యం' అంశంగా పూర్తి రోజు కార్యక్రమం జరిగింది. 16 మంది అభ్యాసీలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. లక్ష్యం మీద వారి దృక్పధం సాధన పురోగమిస్తున్న కొద్దీ ఎలా మారినదీ వివరించారు. బాబూజీ మహరాజ్ వ్రాసిన పుస్తకాలనుండీ కొన్ని విషయాలు చదివిన తరువాత అందరూ పూజ్య గురుదేవులే మానవ జీవితం యొక్క నిజమైన లక్ష్యమని తెలుసుకున్నారు. లక్ష్య సాధనకి వివిధ పద్ధతులని వారు చర్చించారు. ఈ సమావేశం ప్రార్థన లోని మొదటి పంక్తి "నీవే మానవ జీవితం యొక్క నిజమైన లక్ష్యం" అర్థం మీద ఆలోచనతో ముగిసింది.



## సాధన పట్ల సంపూర్ణ అవగాహనను పెంపొందించుకోవడం

సాధనపట్ల అవగాహన పైన శిక్షణా కార్యక్రమాలు దేశంలోని చాలా కేంద్రాలలో జోరుగా కొనసాగుతున్నాయి. ఈ శిక్షణలో, ధ్యానము, నిర్మలీకరణ, డైరీని వ్రాయడం ఇంకా ప్రార్థన అన్న నాలుగు అంశాలు పొందుపర్చబడి ఉన్నాయి.


బికనేర్

26 సెప్టెంబర్ నాడు రాజస్థాన్‌లోని **బికనేర్** కేంద్రంలో నిర్వహించబడిన శిక్షణా కార్యక్రమంలో, బికనేర్, లాడ్నున్, జస్వంత్‌ఘర్, దీద్వానా, కుచేరా, శ్రీగంగానగర్ నుండి వచ్చిన 85 మంది అభ్యాసీలు పాల్గొన్నారు.


హాపూర్


గోవా

**గోవాలో** 16–17 ఆగస్ట్ తేదీలలో జరిగిన శిక్షణా కార్యక్రమంలో గోవా, కార్వార్, కొల్హాపూర్‌లకు చెందిన 32 మంది అభ్యాసీలు పాల్గొన్నారు.


త్రిప్రయార్

కేరళలోని **త్రిప్రయార్** ఆశ్రమంలో 12 అక్టోబర్ నాడు నిర్వహించబడిన కార్యక్రమంలో 34 మంది పాల్గొన్నారు.

ఉత్తర్‌ప్రదేశ్‌లోని **హాపూర్** ఆశ్రమంలో సెప్టెంబర్ ఏడవ తేదీన నిర్వహించబడిన శిక్షణా కార్యక్రమంలో 87 వ ంది అభ్యాసీలు సత్ఫలితాలను పొందారు.

## సహజ మార్గ వ్యాప్తీకరణ

సహజ మార్గాన్ని వ్యాపింపజేయడానికి అందరూ చేస్తున్న కృషిలో భాగంగా నిర్వహించబడిన ఓపెన్ హౌస్‌లపైన చాలా శీర్షికలు ఎఖోస్ టీంకు చేరాయి. అవన్నీ ప్రచురించడం సాధ్యపడనందువల్ల, ఆ కార్యక్రమాల తాలూకా కొన్ని ఛాయాచిత్రాలు క్రింద పొందుపరచబడ్డాయి.


ఆగ్రా


గ్వాలియర్



పులిమట్టి


ఖటౌల్లి


వల్సద్


భిల్వారా


## క్రొత్త ప్రచురణల ఆవిష్కరణ




సహజమార్గ పరిచయం ఇంగ్లీష్



సహజమార్గ పరిచయం కన్నడ




డివోషన్ ఇంగ్లీష్




హృదయవాణి 2011 మరాఠీ




హృదయవాణి 2013



హృదయవాణి 2011



నా గురువర్యులు MP3 ఆడియో పుస్తకం గుజరాత్

## టూకీగా




**బల్లియా, ఉత్తర్‌ప్రదేశ్**

సెప్టెంబర్ 14 నాడు ఉత్తర్‌ప్రదేశ్‌లోని బల్లియాలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో, "యుక్త వయస్సు: కృషికి అవకాశానికి సరైన సమయం", అన్న శీర్షికన యువతకోసం ఒక సదస్సు నిర్వహించబడింది. దాదాపు 100 మంది యువత, 25 మంది టీచర్లు, పిల్లల సంరక్షకులు దీనిలో పాల్గొన్నారు.



**బాలల, యువకుల కేంద్రం, కొల్‌కత్తా**

ఆశ్రమానికి వచ్చే పిల్లల సంఖ్య పెరుగుతున్నందువల్ల, కొల్‌కత్తా ఆశ్రమంలో విడిగా ఉండేట్లు ఒక పిల్లల, యువకుల కేంద్రానికై ఒక గది నిర్మాణాన్ని కృపతో మాస్టర్‌గారు అనుమతించారు. ప్రస్తుతం పిల్లలు ఆటస్థలంగా వాడుకొంటున్న ప్రదేశంలో ఒక చిన్న గది నిర్మించబడింది. సెప్టెంబర్ 14 నాడు జరిగిన ఒక చిన్న కార్యక్రమంలో సి పై సి కార్యకర్తల మార్గదర్శనంలో అక్కడి పిల్లలు ఆ గదిని వాడడం ఆరంభించారు.

## విలువల ఆధారిత విద్య – విశేషాలు

### న్యూ ఢిల్లీ

ఏప్రిల్ 2014 లో ఈ కార్యక్రమం ఆంబియన్స్ పబ్లిక్ స్కూల్‌లో ఆరంభించబడింది.వారానికి ఒక్క సారి క్లాస్‌లు నిర్వహించబడుతున్నాయి. మొదట్లో అంతగా ప్రోత్సాహకరంగా లేనప్పటికీ మూడు వారాల తరువాత, 8 – 12 తరగతుల పిల్లలు పాఠ్యాంశాలపై ఆసక్తిచూపారు. ఇప్పటి వరకూ, ధైర్యము, నిజాయితీ, వినమ్రత అన్న మూడు అంశాలపై తరగతులను నిర్వహించారు. వినమ్రత అన్న విలువ గురించి తెలియజేయడానికి అష్ట కష్టాలు పడాల్సి వచ్చింది, ఈ విలువ ప్రాధాన్యత ను ఎవరూ సులభంగా అంగీకరించలేదు. ప్రతి విద్యార్థి, ఈ క్లాసుల నుండి ఏదో కొంత గ్రహిస్తున్నారు.

పశ్చిమ ఢిల్లీలో ఉన్న విద్యా భారతి స్కూల్లో 8, 9 తరగతుల పిల్లలకు జూలై 2014 లో తరగతులు మొదలు పెట్టారు. ఈ స్కూల్లో పిల్లల సంఖ్య ఎక్కువగా ఉంది. రెండు తరగతులలోను ఏడు సెక్షన్లు ఉండి దాదాపు నాలుగు వందల మంది పిల్లలు ఉన్నారు. ఈ రెండు స్కూళ్ళు వేరు వేరు ప్రాంతాల్లో ఉన్నప్పటికీ, రెండు చోట్లా, వచ్చిన ప్రతిస్పందన దాదాపు ఒకే విధంగా ఉంది.

### ముంబై, మహారాష్ట్ర

ఆగస్ట్ 27 నాడు, దాదాపు నలభై ఐదు మంది టీచర్లు అంబానీ విద్యామందిర్ మరాఠీ మీడియం స్కూల్, నాగోథానేలో జరిగిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సీమా త్రిపాఠీగారు ఎంతో సున్నితంగా, సమర్ధవంతంగా నిర్వహించారు. కార్యక్రమానంతరం కొందరు టీచర్లు ధ్యానం గురించి ఆసక్తి కనపరచి వివరాలు అడిగారు. అయిదారుగురు టీచర్లు వాలంటీర్లకు సహాయపడడానికి, ఎనిమిది తొమ్మిదవ తరగతుల పిల్లలకు క్లాసులు నిర్వహించడంలో సహాయపడడానికి తమ సంసిద్ధతను తెలియజేసారు. ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ, పిల్లలను మంచి మనుషులుగా తీర్చిదిద్దడానికి ఈ విలువల ఆధారితమైన విద్య అత్యవసరమని, ఇది మనందరికీ ఉన్న ఒకే లక్ష్యమని చెప్పారు. వాలంటీర్లకు తాము ఇవ్వగలిగినంత సహాయాన్ని అందిస్తామని ఆమె తెలియజేసారు.

మీ స్కూల్లో విలువల ఆధారిత విద్యా కార్యక్రమాలు మొదలు పెట్టాలనుకొంటే, vbe@shpt.in కు ఒక ఇ-మెయిల్ పంపండి; లేదా మీ జోనల్ ఇన్‌చార్జ్‌ని సంప్రదించండి.

# షోలవందన్ ఆశ్రమము, తమిళనాడు

## కాంతి కేంద్రములు





మదురైకి 28 కిలోమీటర్ల దూరంలో షోలవందన్ గ్రామ పంచాయితీ ఉంది. ఆగష్టు 5, 1987 న డా॥ సదయండి గారిచే వారి ఇంట్లోనే గఖీఅఓ  సెంటర్ లాంఛనప్రాయంగా ప్రారంభించబడినది. ఆ రోజులలో సుమారు 15 మంది అభ్యాసులు సత్సంగానికి హాజరయ్యేవారు. 1970, 1980 లలో మాస్టర్ గారు చాలా సార్లు షోలవందన్ ఆశ్రమమును సందర్శించి, డా॥ సదయండి గారి ఇంట్లో సత్సంగ్ నిర్వహించేవారు. ఈ సెంటర్ దినదినాభివృద్ధి చెందాలని ఆయన వ్యక్తిగతమైన శ్రద్ధ కనబరిచేవారు.



### ఆశ్రమం

షోలవందన్ లో ఆశ్రమ అవసరం ఉందని అనిపించినప్పుడు డా॥ సదయండి షోలవందన్ రైల్వే స్టేషన్ కు దగ్గరలో 2 ఎకరాల 43 సెంట్లు భూమిని కొని, అందులో 1 ఎకరము 20  సెంట్లను ఆశ్రమానికి కేటాయించారు. 1996 లో అభ్యాసులు ఇచ్చిన చందాలు, హెడ్ క్వార్టర్స్ నుండి అందిన ఆర్థిక సహాయముతో, ఆశ్రమనిర్మాణము ప్రారంభించబడినది. ఆగష్టు 24, 1998 న సోదరులు ఎ.పి. దొరై జాయింట్ సెక్రటరీ గారు, ఈ ఆశ్రమాన్ని సందర్శించి, అవసరమైన సహాయాన్ని అందించారు. మే 12, 1999 న ఆశ్రమాన్ని రిజిస్టర్ చేశారు, జనవరి 12, 2000న మాస్టర్ ఆశ్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్ర  మానికి సుమారు 300  మంది అభ్యాసులు వివిధ సెంటర్లనుండి హాజరయ్యారు.



ధ్యాన మందిరము 52 లీ 22  విస్తీర్ణము కలిగిఉండి, 200 మంది అభ్యాసులు కూర్చోవడానికి వీలుగా ఉంది. దీనితో పాటుగా వంటగది, గ్రంధాలయము మరియు మరుగుదొడ్లు  ఆశ్రమంలోనే నిర్మించారు. పలు ఓపెన్ హౌస్ కార్యక్రమములు నిర్వహించడం వలన, అభ్యాసుల సంఖ్య క్రమంగా పెరుగుతూ, ఆదివారం సత్సంగానికి తప్పనిసరిగా హాజరయ్యే అభ్యాసుల సంఖ్య 110 కు పెరిగినది. నెలలో ప్రతీ 3వ ఆదివారం పూర్తి దిన కార్యక్రమం, 4 వ ఆదివారం వాలంటీర్ పని దినాలుగా నిర్దేశించబడినవి. ఈ సెంటర్ యొక్క బలమైన యూత్ టీమ్ అందరికీ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని విస్తరిస్తున్నారు. వీరు క్రెస్ట్ కార్యక్రమాలలో పాల్గొనడం, సాధనపై అవగాహన పెంచేలా చిన్న చిన్న నాటకాలు ప్రదర్శించడం, గ్రూప్ డిష్కషన్స్ లో పాల్గొనడం – నైపుణ్యత పెంపొందించడం,  మొదలైన కార్యక్రమములో పాల్గొంటూఉంటారు. ఈ సెంటర్‌కి దగ్గరలో ఉన్న సబ్–సెంటర్‌లైన దిండిగల్, బట్లగుండు మరియు వ డిపట్టిలు ప్రారంభదశలో ఉన్నప్పుడు ఈ సెంటర్ వారు సహకారన్ని  అందించేవారు.



To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2014 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.